## సంస్మరించుకుందాం

# ఉపాధ్యాయ ఉద్యమ సీనియర్ నాయకులు కా॥ పరమేశ్వరరావుకు జోహార్లు



**నిబద్ధ** కమ్యూనిస్టు విప్లవకారుడు, ఉపాధ్యాయ ఉద్యమ సీనియర్ నాయకులు కా॥ నూతలపాటి పరమేశ్వరరావు మొదటి వర్ధంతి (11-1-2023) సందర్భంగా ఆ కామ్రేడ్‌కు విప్లవ జోహార్లర్పిద్దాం.

కా॥ పరమేశ్వరరావు యువకునిగా వున్న కాలం నుండే గుంటూరుజిల్లా - నిమ్మగడ్డవారిపాలెంలో వారి సోదరునితో కలసి కమ్యూనిస్టు పార్టీ రాజకీయాలు స్వీకరించి చురుకైన పాత్ర నిర్వహించారు. విజయవాడ వచ్చిన తర్వాత ప్రధానంగా ఉపాధ్యాయ ఉద్యమ నిర్మాణంలో ఆరు దశాబ్దాల కాలం ఆయన తన శక్తి సామర్ధ్యాలను వెచ్చించారు. మార్క్సిజం-లెనినిజం-మావో ఆలోచనా విధానాన్ని తన ప్రాపంచిక దృక్పథంగా స్వీకరించిన కా॥ పరమేశ్వరరావు, పార్టీ ఉద్యమ పత్రికలకు ఎనలేని సేవలందించారు. ఉద్యమ అవసరాన్ని అందుకున్న నిబద్ధ గుణంతో కడదాకా నిశ్శబ్ద కృషి సాగించారు. నిర్మాణ క్రమశిక్షణ, సమయపాలన, నిరాడంబరత్వం, నిజాయితీ, వినయశీలత, పెదధోరణులపై పోరాడే సునిశితత్వం, ఎనభై సం॥ల వయస్సులోనూ నిరంతర అధ్యయనం, నిర్మాణ దృష్టితోపాటు కామ్రేడ్స్ కుటుంబాలన్నింటినీ పరామర్శించేతత్వం వంటి ఎన్నో విలువైన, విశిష్టమైన, ఆదర్శనీయమైన లక్షణాలను పుణికిపుచ్చుకున్న కా॥ పరమేశ్వరరావు ఆశయాలను ముందుకు గొనిపోదాం. కా॥ పరమేశ్వరరావుకు విప్లవ జోహార్లు.

*****